# రూ.13.54 కోట్లు జిల్లాలో జగనన్న చేదోడు పథకం కింద జమ



**నంద్యాల, జనవరి 30, ప్రభాతవార్త:** జగనన్న చేదోడు పథకం కింద జిల్లాలో అర్హులైన 13,536 మంది లబ్దిదారుల ఖాతాల్లో రూ.13,53,60.000 కోట్ల రూపాయలు జమచేశామని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. సోమవారం పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న చేదోడు పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా మూడవ ఏడాది 3,30,145 మంది అర్హులైన రజక, నాయి బ్రహ్మణ, దర్జీలకు రూ.330.15 కోట్ల ఆర్థికసహాయాన్ని లబ్దిదారుల ఖాతాల్లోకి నేరుగా జమచేసే కార్యక్రమాన్ని విడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టరు, అధికారులు విక్షీంచారు. ఈసందర ్భంగా కలెక్టరు మాట్డాడుతూ జగనన్న చేదోడు పథకం కింద జిల్లాలో 2022-23 సంవత ్సరానికి మూడవ విడతలో ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున 13,536 మంది లబ్దిదారుల ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జమచేశారన్నారు. జిల్లాలో 1,897 మంది నాయి బ్రహ్మణులకు రూ.1.90 కోట్లు, 7,640 రజకులకు రూ.7.64 కోట్లు, దర్జీలకు 3999 మందికి రూ.3.99 కోట్లు జమచేశామని తెలిపారు. మొదటి విడతలో 12,349 మంది లబ్దిదారులకు రూ.12.349 కోట్లు, రెండవ విడతలో 11,479 మంది లబ్దిదారులకు రూ.11.479 కోట్లు పంపిణి చేసినట్లు తెలిపారు. వారి వారి ఖాతాల్లో బటన్ నొక్కడం ద్వారా జమచేయడం జరిగిందన్నారు. పేద బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం జగనన్న చేదోడు పథకాన్ని ప్రభుత్వం అమలుచేసు ్తందని అర్హులైన లబ్దిదారుల ప్రతిఒక్కరికి ఈపథకం అందిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా మెగా చెక్‌కు కలెక్టరు లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి, బిసి కార్పొరేషన్ అధికారి జాకీర్ వుశేన్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మిగనూరు నియోజక వర్గంలో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. అనుమతులు లేకుండా వాగులు, వంకలే కాక నదుల్లోని పెద్ద రీజ్‌ల వరకు భారీ ఎత్తున ఇసుక అక్రమంగా తరలిపోతోంది. చిన్న ఇల్లు కట్టుకునే వారికి ఒక లారీ ఇసుక దొరకడమే కష్టమైతే..మరోవైపు అక్రమార్కులు రాత్రీపగలూ తేడా లేకుండా వందలకొద్దీ లారీల్లో, ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తున్నారు. పేరుకు ఏదో ప్రభుత్వ పథకానికో, మరేదో స్కీమ్‌కో అని అనుమతులు తీసుకోవడం లారీలు, ట్రాక్టర్లలో పరిమితికి మించి ఇసుక నింపి తరలించడం..తీసుకెళ్లి బహిరంగ మార్కెట్లో అడ్డగోలు ధరలకు విక్రయించుకోవడం పరిపాటిగా మారింది. ట్రాక్టర్లు ద్వారా రాత్రివేళ కూడా ఇష్టమొచ్చినట్టు ఇసుక తవ్వేస్తున్నారు. ఇసుక తరలించే కొన్ని ట్రాక్టర్లు, ట్రాలీలకు నంబర్లు కూడ లేకపోవడం గమనార్హం. యధేచ్చగా సాగుతున్న ఇసుక దందాపై వార్త అందిస్తున్న కథనం..**


• వివరాలు 2లో


- అక్రమ ఇసుకను తరలిస్తూ జేబులు నింపుకుంటున్న వైనం
- లొసుగులను ఆధారంగా చేసుకుని ఖజానాకు గండి
- వంకలు, వాగులు ద్వార ఇష్టారీతిన ఇసుక తవ్వకాలు
- పరిమితికి మించి లారీల్లో తరలింపు
- ఒక్క పర్మిషన్‌పై.. నాలుగైదు లారీల్లో రవాణా
- చోద్యం చూస్తున్న అధికారులు

**ఎమ్మిగనూరు,ప్రభాతవార్త:**

# పెట్రేగిన .. ఇసుక మాఫియా..!



## నేను బైరెడ్డి సిద్ధార్థ మనిషిని..!

**- పొలం కొలతలు వేయరా అంటూ ఎమ్మెల్యేతో వాగ్వాదం..**

**మిడుతూరు, జనవరి30, ప్రభాతవార్త ;** నేను బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మనిషినని పొలం సమస్య పరిష్కారానికి కొలతలు వేయరా... ఇది ఎక్కడి న్యాయమంటూ ఇదంతా మీ ఆధ్వర్యంలో జరుగుతుందంటూ గ్రామ వైకాపా నాయకుడు పుల్లయ్య నియోజకవర్గ ఎమ్మెల్యే తోగరు ఆర్థర్‌తో వాగ్వాదానికి దిగారు. మండలంలోని జలకనూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. సార్ మీకోసం నాపై బైండోవర్ కేసు నమోదయ్యింది. ఎన్నికల్లో బూతుల దగ్గరికి రానివారు ఎంపీటీసీ ఎన్నికల్లో టీడీపీకి మద్దతు పలికిన వారు ఇప్పుడు మీ చుట్టూ ఉన్నారు, ఇక మాకు ఎక్కడ న్యాయం జరుగుతుంది,పొలం సమస్య పరిష్కరించమని అడిగితే నీవు సిద్ధార్థ మనిషివని అంటున్నారు. ఇది ఎక్కడి న్యాయం సార్ అంటూ పుల్లయ్య ఎమ్మెల్యేను ప్రశ్నించారు. వెంటనే ఎమ్మెల్యే జోక్యం చేసుకుని న్యాయమైన పనులు చేయడానికి నేనెప్పుడూ ముందు ఉంటానన్నారు. ఎవరి మనిషినైనా న్యాయమైన పనులు చేయాల్సిందే. తలారి దగ్గర నుంచి తహసీల్దార్ వరకు అధికారులు ఉన్నారు వాళ్ల ఎదుటనే చెబుతున్నా వెంటనే రికార్డులు పరిశీలించి పుల్లయ్య సమస్యను పరిష్కరించాలని తహసీల్దార్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వంగాల సిద్ధారెడ్డి, సుకూర్, సీతారాముడు, ఇనాయతుల్లా, నడిపి నాగన్న, కాల్వ రమేష్, సాదిక్, తహసీల్దార్ సిరాజుద్దీన్, ఎస్ఐ మారుతిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణమ్మ ఒడి నుంచి.. బయటపడ్డ సంగమేశ్వరుడు

**కొత్తపల్లి,జనవరి 30,ప్రభాతవార్త:** సప్తనది సంగం ప్రదేశంలో వెలసిన సంగమేశ్వరాలయం కృష్ణానది జలాలు నుంచి నెమ్మదిగా బయట పడింది. సోమవారం ఉదయానికి శ్రీవైలజలాశయం గరిష్ట నీటి మట్టం 885 అడుగులకు గాను 840,4 అడుగులకు తగ్గడంతో స్వామివారి గర్భాలయం బయటపడింది. గర్భాలయయానికి వెళ్ళే దారిలో రెండు అడుగుల నీరు మాత్రమే ఉండడంతో భక్తులు నడుచుకుంటు గర్భాలయానికి వెళ్ళి స్వామివారిని దర్శించుకుంటున్నారు. మరో రెండు అడుగులు నీటి మట్టం తగ్గితే ఆలయం పూర్తిస్తాయిలో బటపడి గర్భాలయంలోని వేపదారు శివలింగం దర్శన భాగ్యం భక్తులకు కలిగే అవకాశం ఉందని పురోహితులు తెలకపల్లి రఘురాంశర్మ తెలిపారు.



# రాయలసీమ యూనివర్సిటీలో ర్యాగింగ్..!

- బాధితుని పైనే వేటు వేసిన అధికారులు..
- ఆత్మహత్య చేసుకునేందుకు అనుమతి కోరుతున్న విద్యార్థి
- రెండు రోజుల ముందే సస్పెన్షన్ ఎత్తేశామని అధికారుల ప్రకటన
- యూనివర్సిటీ పరిపాలనపై తీవ్ర విమర్శలు..

**రాయలసీమ యూనివర్సిటీలో ర్యాగింగ్ జరిగింది... ఆ ర్యాగింగ్ ఒక్క రోజుతో పూర్తవలేదు.... కంటిన్యూయస్‌గా కొన్ని రోజులపాటు ఒక విద్యార్థిని తోటి విద్యార్థులు వేధించారు. తట్టుకోలేని బాధితుడు విషయం ప్రిన్సిపల్ తదితర అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోయింది.. దీంతో తన పరువు పోయిందన్న బాధతో సదరు విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేశాడు. అప్పుడు స్పందించిన వర్సిటీ యాజమాన్యం చర్యలు తీసుకుంది. బాధితునికి న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోలేదు... సదరు విద్యార్థి ఆత్మహత్యాయత్నంతో విశ్వవిద్యాలయానికి చెడ్డ పేరు రాకుండా చర్యలు తీసుకుంది. యూనివర్శిటీ పరువుపోకుండా కాపాడితే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. నమ్మిన విద్యార్థి అలాగే చేశాడు. తరువాత ఆ విద్యార్థిని సస్పెండ్ చేయడమే గాక అతనిపై పోలీస్ కేసు నమోదు చేయించారు. బాధితుని తల్లిదండ్రులు యూనివర్సిటీకి వచ్చారు. కానీ సెక్యూరిటీ సిబ్బంది వారిని గేటు వద్ద ఆపేశారు. మూడు రోజులపాటు గేటు వద్దే వేచి ఉన్న సదరు బాధితులు ఏం చేయాలో తెలియని బాధలో జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు. తనకు చదవుకునేందుకు అవకాశం కల్పించడి లేదా ఆత్మహత్య చేసుకున్నందుకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్‌ను కోరుతూ కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసనకు దిగాడు. ఇక్కడ మరోమారు యూనివర్శిటీ అధికారులు తమ టాలెంట్ చూపించారు. సదరు విద్యార్థి సస్పెన్షన్ ఎత్తేశామని అది తెలియక విద్యార్తి ఆందోళన చేస్తున్నాడంటూ ప్లేటు మార్చారు. ఇదంతా రాయలసీమ యూనివర్సిటీ పరిపాలన వైఫల్యంలో భాగమేనని చెప్పాల్సిన అవసరం లేదు. ఇలాంటి వైఫల్యాలు ఎన్నో ఉన్నాయి. సోమవారం కూడా పరిపాలన వైఫల్యానికి సంబంధించిన అంశంలో విజయవాడ కోర్టులో హాజరయ్యారు. విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వని కారణంగా విద్యార్థులు కోర్టులో కేసు వేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే సదరు యూనివర్సిటీలో ప్రతి అంశము వివాదాస్పదమైన చర్చ జరుగుతోంది.**



సురేష్ నాయక్ అనే విద్యార్థి రాయలసీమ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదువుతున్నాడు అతను గదిలో బట్టలు మార్చుకునే సమయంలో తోటి విద్యార్థులు నగ్నంగా ఉన్న అతనిని సెల్ ఫోన్‌లో ఫోటోలు తీశారు. ఆ ఫోటోలను అడ్డుపెట్టి ఆ విద్యార్థిని ర్యాగింగ్ చేయడం ప్రారంభించారు. వారు చెప్పిన పనులన్నీ చేశాడు. అయినా వారా ఫోటోలు డిలీట్ చేయలేదు. దీంతో సురేష్ నాయక్ కళాశాల ప్రిన్సిపల్ తో పాటు రిజిస్ట్రార్ కు ఫిర్యాదు చేశాడు. వారి నుంచి సరైన స్పందన లేకపోవడంతో వైస్ ఛాన్సలర్ను కలిసేందుకు ప్రయత్నించాడు. అక్కడి సిబ్బంది ఆయనను కలవనివ్వకుండా అడ్డుకున్నారు. ఏం చేయాలో తెలియని అయోమయంలో జనవరి 2తేదీ అతను పురుగుల మందు తాగి ఆత్మహ త్యాయత్నం చేశాడు. అప్పటికి వర్సిటీ యాజమాన్యం అతనిని సముదాయించి యూనివర్సిటీ పరువు పోతుంది వాస్తవాలు చెప్పొద్దు న్యాయం చేస్తాం అంటూ హామీ ఇచ్చారని బాధితుడు చెబుతున్నాడు. వారి మాటలు నమ్మిన నాయక్ ఆత్మహత్య చేసుకునేందుకు యూనివర్సిటీ కారణం కాదని తెలిపారు. అతను కోలుకున్నాక యూనివర్సిటీ అధికారులు తమ ప్రతాపం చూపించారు. సస్పెండ్ చేయడమే కాక పోలీస్ కేసు పెట్టారు. నాయక్ కుటుంబ సభ్యులు వచ్చి అధికారులకు మొరపెట్టుకునేందుకు ప్రయత్నించిన ఫలితం లేకపోయింది. చివరకు కలెక్టర్ కార్యాలయం ముందు సురేష్ నాయక్ నిరసనకు దిగాడు. తనకు చదువుకునేందుకు అవకాశం కల్పించండి లేదా తాను చనిపోయేందుకు అనుమతి ఇవ్వాలి అంటూ నిరసన చేపట్టాడు. దీంతో విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు ముందుకు దూకాయి, ఇంతటి అన్యాయం జరుగుతుంటే యూనివర్సిటీ యాజమాన్యం ఏం చేస్తుందంటూ మండిపడ్డారు, ఈ విషయం పై ప్రభుత్వ అధికారులతో విచారణ చేయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, అయితే ఇలాంటి వివాదాలు చాలా సహజమైన రీతిలో ఉదయం నుంచి సాయంత్రం వరకు కూడా స్పందించని యూనివర్సిటీకి అధికారులు సాయింత్రం నింపాదిగా ఒక ప్రకటన విడుదల చేసింది. సదరు విద్యార్థి ఇప్పటికి చాలా పర్యాయాలు తప్పులు చేశాడని తాము క్షమించామని... ప్రస్తుతం కూడా సదరు విద్యార్థిపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేసి సోమవారం నుంచే తరగతులకు రావాలన్నామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మరి ఆ విషయం సదరు విద్యార్థికి తెలియక ఆందోళన చేపట్టాడా... లేక అధికారులు సస్పెన్షన్ ఎత్తివేత విషయం ఆందోళన జరిగాక ప్రకటించారా అన్న విషయం సమాధానం లేని ప్రశ్నగా మారింది. అదే క్రమంలో సదరు విద్యార్థి ఇప్పటికి నాలుగు పర్యాయాలు తప్పులు చేశాడని చెబుతున్నారు. ఇంత కాలం అతనిని ఎందుకు ఉపేక్షించారు. ఇప్పుడు ఎందుకు సస్పెన్షన్‌తో పాటు పోలీసు కేసు పెట్టించారో వారికే తెలియాలి. ఎది ఏమైనా యూనివర్శిటీ యాజమాన్యం పనితీరులో ఎలాంటి లోపం లేదని సమస్యలే లేకుండా చేస్తున్నామని ఆ ప్రకటనలో చెప్పుకోచ్చారు. విద్యార్థిదే పూర్తి తప్పని ప్రకటించారు. ఈ విషయంపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆక్స్‌ఫర్డ్ స్థాయిలో అయినా లోపాలు ఉండటం సహజమే కాని రాయలసీమ యూనివర్శిటీలో లోపాలు లేవంట... అంటున్నారు.

**కర్నూలు, ప్రభాతవార్త :**

## మా చెంచులంటే అటవిశాఖకు.. అంతా చులకనే...!!

**: నోరు మెదిపితే విధులకు చెక్ పెడతాం..!?**




**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి30,ప్రబాతవార్త** నోరు మేదిపితే విధులకు చెక్ పెడతాం అంటూ భయోందోళనకు గురిచేస్తు అడవి బిడ్డలమైన మమ్ము లను అటవిశాఖ అదికారులు అంతా చులకనా బావంతో చూస్తున్నారని హఠకేశ్వరం చెంచు గూడేంకు చెందిన భూమని నాగన్న శ్రీశైలం అటవిశాఖ కార్యలయం వద్దనే తమ గోడు వెల్లబోసాడు.ప్రబాతవార్త ఒక్క సారి పలకరించగా ఇక తమగోడు వినరండయ్యా... అంటూ అదికారుల తీరు ఎకరువు పెట్టాడు.తమకు ఇద్దరు బిడ్డలు ఉన్నారని వారిని పోసించుకునేందుకు తక్కువ జీతం ఇస్తున్నప్పటి నుండి ఏండ్ల తరబడి చెస్తున్న ఇచ్చేది గోర ంత చెప్పిచ్చేద్ది కొండంతా అన్న చందంగా అటవిశాఖ అదికారులు అన్ని రకాల పనులను చెయిస్తూ మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని సాక్ష్యత్తు హఠకేశ్వరం చెంచు గూడేం ఆధ్యక్షరాలు జెండాలమ్మ సమక్షంలోనే తనలోని దీనగాధను బయటపెట్టాడు.చాలిచాలనీ జీతాలతో బతుకు జీవుడా అంటా అయ్యావార్లు ఆదేశించిన పనులన్నింటిని చక్కబెట్టుతు న్నామని గోడు వెల్లబోసాడు.మమ్మల్ని రోడ్ల ప్రక్కన చెంత ఏరివేసేందుకు కార్‌బేజ్ క్రింద తీసుకోని అదికారులు తమ ఇష్టం వచ్చినట్లు మేము యూనిఫాంలో ఉన్నప్పటికి వంటపాత్రలు తోమేందుకు, బాత్‌రూంలు కడిగేందుకు,కంకర మోసేందుకు,ఇనుప రాడ్లు మోసేందుకు తదితర అన్ని పనులకు వాడుతున్నారని తమ బాదను వెల్లబుచ్చాడు.ఇది ఎక్కడి న్యాయం సామీ అని అడిగితే నీకు ఇష్టం ఉంటే చెయ్యి లేకుంటే ఇంకోకరు వస్తారని మాటలతో తృతీయ స్థాయి ఆదికారి మరియు దిగువ స్థాయి అదికారులు తమను బాదిస్తున్నారని ఆరోపించాడు.తమను తోలగిస్తే ఆదికారులు ఇంకోకరిని తీసుకుంటే లంచం పుచ్చకోనే కధా...? ఇది అందరికి తెలిసిన సంగతే కధా...? తీసుకునేది అని ఆరోపించాడు.శ్రీశైలం అటవిశాఖలోని అదికారులు చెంచులపై వ్యవహరిస్తున్న తీరుపై ఉన్నాతాదికారులు సమగ్రస్థాయిలో విచారించి ఎటువంటి చర్యలకు ఉపక్రమిస్తారో వెచిచూడాల్సి ఉంది.

# మూగజీవాలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకుఎనలేని కృషి..

**- డాక్టర్ వైఎస్సార్ సంచార పశువైద్యశాల వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన మంత్రి జయరాం**

**ఆలూరు,జనవరి 30,ప్రభాతవార్త** మూగజీవాలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైకాపా ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. సోమవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో డాక్టర్ వైఎస్సార్ సంచర పశు వైద్యశాల వాహనాన్ని మంత్రి గుమ్మనూరు జయరాం జెండా ఊపి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్ సంచార పశుఆరోగ్య సేవ,పశువులకు అంబులెన్స్ సేవలు మరింత విస్తృతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.240.61కోట్ల వ్యయంతో మొత్తం 340 పశువుల అంబులెన్స్ ఏర్పాటు రెండోదశలో భాగంగా రూ.111.62కోట్ల వ్యయంతో సోమవారం మరో 165పశు అంబులెన్స్ వాహనాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభోత్సవం చేశారని మంత్రి తెలిపారు. ఇది సిఎం జగన్ చేపట్టిన మరో అద్భుత పథకం అన్నారు. మనుషులకే కాదు మూగజీవాలకు వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో సంచార అంబులెన్స్‌ను సిఎం జగన్ ప్రారంభించారన్నారు. సిఎం జగన్ రైతుల అభివృద్ధి కోసం పెద్దపీట వేశారన్నారు. 108అంబులెన్స్ సేవల తరహాలోనే ఈ వాహనాలు పశువులకు సేవలు అందిస్తాయన్నారు. సంచర పశువైద్యశాల వాహనం నందు మినీ ప్రయోగశాల మరియు హైడ్రాలిక్ లిఫ్ట్ సౌకర్యం ఉన్నాయన్నారు. మినీ ప్రయోగశాల నందు పశువు యొక్క రక్త పరీక్ష మరియు పేడ పరీక్షలు చేయుటకు అన్ని రకాల సౌకర్యాలు కలవన్నారు. ఈ సౌకర్యం ద్వారా రైతు ఇంటి ముంగిట వ్యాధి నిర్ధారణ పరీక్షలు గావించి తగిన వైద్యం సకాలంలో అందించుటకు అవకాశం ఉందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్య పశువులను ఈ వాహనం నందు గల హైడ్రాలిక్ లిఫ్ట్ ఉపయోగించి అత్యాధునిక వసతులు కలిగినటువంటి సూపర్ స్పెసాలిటీ ఆసుపత్రి మరియు బహులార్థక పశువైద్యశాలకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉందన్నారు. రైతులు ఈసేవలు వినియోగించుటకొరకు 1962టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, ఆస్పరి సొసైటీ చైర్మన్ గోవర్ధన్,కన్వీనర్ పెద్దయ్య,మాజీ కన్వీనర్ రామాంజనేయులు, సొసైటీ సిఈఓ అశోక్, ఆలూరు కన్వీనర్ వీరేష్, కోకన్వీనర్ హనుమయ్య, చిప్పగిరి ఎంపిపి భర్త మారయ్య, శివ,నాయుడు, ఆస్పరి ఏడిలు వెంకట సుబ్బయ్య, విక్టర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అప్పుల బాదతో రైతు ఆత్మహత్య..

**దేవనకొండ,జనవరి 30,ప్రభాతవార్త :** అప్పుల భాద తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం బంటుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. బంటుపల్లి గ్రామానికి చెందిన అట్టేకల్ పెద్ద సంజన్న(66)అనే రైతు తనకున్న 5.36ఎకరాల పొలంలో వేరుశనగ,పత్తి పంటలు సాగు చేయడం జరిగింది. పంటల పెట్టుబడుల కోసం ప్రైవేటు వ్యక్తుల దగ్గర నుండి దాదాపుగా రూ.8లక్షల మేర అప్పులు తీసుకొచ్చి పంటలు సాగుచేసినప్పటికీ పంటలు సక్రమంగా రాకపోవడంతో రూ.8లక్షల అప్పు మిగిలిపోయింది. చేసిన అప్పులు ఎలా తీర్చాలని మనస్థాపం చెంది శనివారం ఇంటివద్దనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని గమనించిన కుమారులు చికిత్స నిమిత్తం కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం మృతిచెందాడు. మృతుడి భార్య అట్టేకల్ లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య,ఇద్దరు కుమారులు వున్నారు.



# పేట్రేగిన ఇసుక మాఫియా..

(తరువాయి..)

**- లక్షల్లో సంపాదన..! :** పేరుమోసిన ఇసుక వ్యాపారులు ఒక్క నెలలో ఖర్చులు, మామూళ్ల పోనూ దాదాపు లక్షలు వెనుకేసుకుంటు న్నట్లు ప్రచారం జరుగుతుంది. ఎమ్మిగనూరు నియోజక వర్గంలో ఒక ట్రాక్టర్ ఇసుక దాదాపు రూ.6 వేలకు పైగా పలుకుతుంది. 18 టన్నులు టిప్పర్ ధర ఇసుక రూ.17 వేల నుంచి దాదాపు రూ.25 వేలకు అవసరాన్ని బట్టి అసరా చేసుకొని ధర నిర్ణయిస్తున్నట్లు సమాచారం. అక్రమార్గంలో ఇసుకను తవ్వి చట్టపరంగా అనుమతుల పేరిట తప్పుడు వేయిబెజీ, తప్పుడు ధృవీకరణ అనుమతుల ద్వారా దర్జాగా రవాణా చేస్తున్నట్లు సమాచారం. ఇసుక మాఫియా ఆగడాలను అడ్డుకోవడంలో అధికారులు అంతంత మాత్రంగానే స్పందించడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

**- రాత్రి..వగలు..! :** సులువుగా డబ్బు సంపాదించడానికి అలవాటు పడిన అక్రమార్కులు ఇసుకను దోపిడి చేసేస్తున్నారు. అందులో భాగంగా ఎమ్మిగనూరు నియోజక వర్గంలోని దోడ్డిమేకల, జాలవాడీ, బూదురు, ఆగ్రహారం శివారు ప్రాంతాల్లోని వాగులు, వ ంకల నుంచి రాత్రి..పగలు తేడా లేకుండా ఇసుకను తవ్వి ఇసుక ట్రాక్టర్లకు నింపుతున్నారు. ప్రతిరోజు ఇక్కడ నుంచి దాదాపుగా వందకుపైగా ట్రాక్టర్లతో ఇసుక రవాణతో రద్దీ తీవ్రంగా పెరిగినట్లు సమాచారం. సాయంత్రం ఆరు గంట నుంచి తెల్లవారే వరకు ఇసుక రవాణా జరుగుతోంది. రాత్రి సమయంలో రవాణా అయ్యే ఇసుక ట్రాక్టర్లకు ఏలాంటి అనుమతులు ఉండవు. తెల్లవారు జామున ఏవరు ఉండరని తెలుసుకున్న ఇసుక మాఫియా అడ్డదారిలో ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం పలు పట్టణాల్లో, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పేరుతో ఇసుకను అడ్డదారిలో మళ్లిస్తున్నట్లు సమాచారం. అక్రమంగా ఇసుక రవాణ చేసి రహస్య ప్రాంతాల్లో డంప్ చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రిపగలు అనే తేడాలేకుండా ఇసుకను తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవటం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు మట్టిని తవ్వి ఫిల్టర్ బెడ్‌ల ద్వారా కృత్రిమ ఇసుకను తయారు చేస్తూ విక్రయాలు చేస్తున్నారు. ఫలితంగా నెలకు లక్షల్లో అక్రమార్జనను పొందుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంకుతోడు క్షేత్రస్థాయిలో స్థానిక నేతలు, పలువురి అధికారుల అండదండలతో ఇసుక మాఫియా వ్యాపారం మూడుపువ్వులు..ఆరు కాయలు వలే సాగుతోంది. రాత్రిపగలు అనేతేడా లేకుండా వాడుగులు, ఫిల్టర్ బెడ్‌ల ద్వారా ఇసుకను తరలిస్తూ రహస్య ప్రాంతాల్లో ఇసుక డంప్‌లను నిల్వలు చేస్తున్నట్లు సమాచారం. తుంగభద్ర నదికి వరద ఉధృత్తి పెరగటంతో ఇసుక రవాణను నిలిపి వేయడం జరిగింది. అయితే ట్రాక్టర్ల యాజమాన్యం మాత్రం ప్రభుత్వానికి ఏలాంటి చలాన చెల్లించకుండా అక్రమంగా వాగుల ద్వార రాత్రికి రాత్రే ఇసుక రవాణ చేసి సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**- నిబంధనలకు తూట్లు..!**

ప్రభుత్వ అనుమతుల పేరిట కొందరు అక్రమార్కులు నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పేర్లతో అనుమతులు పొంది ఇసుకను పక్కదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం టన్నుకు చలాన రూ. 1000లు చెల్లించి ఇసుక రవాణ చేయాల్సి ఉంది. అయితే కొంతమంది అక్రమార్కులు మాత్రం ప్రభుత్వానికి ఏలాంటి చలాన చెల్లించకుండా వాగులు, వంకలే కాకుండా నదితీర ప్రాంతాల్లో నేతల అండదండలతో ఇసుకను తవ్వేసి అక్రమంగా ఇసుక రవాణ చేసి లక్షలు సొమ్ము చేసుకుంటే..మరి కొందరు టిప్పర్‌ల ద్వారా 30 టన్నులకు చలాన చెల్లించి 50 టన్నులు పరిమితికి మించి ఇసుకను రవాణ చేసి సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం. ఇలా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండీ కొడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందిచి అక్రమ ఇసుక రవాణకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కొరుతున్నారు.

## పనివత్తిడితో కాకుండా నిబద్ధతతో పనిచేయాలి

**-నూతనంగా ఏర్పాటు అయిన జిల్లా అధికారుల సంక్షేమ సంఘం ఏకగ్రీవం**

**నంద్యాల విద్య, జనవరి 30, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా కేంద్రంగా ఏర్పడిన తరువాత అధికారులు నూతనోత్స హంతో పనిచేస్తున్నారని వారు పని వత్తిడికి లోనుకాకుండా మానసిక ఉల్లాసంతో నిబద్ధతతో పనిచేస్తున్నారని వారందరికి జిల్లా అధికారుల సంక్షేమ సంఘం సహాయ సహకారాలు ఉంటాయని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు డిఆర్వో డి పుల్లయ్య పేర్కొన్నారు. సోమవారం జిల్లాలో నూతనంగా జిల్లా అధికారుల సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అభివృద్ధి లక్ష్యాలు, సమస్యలపై పరస్పరం చర్చించుకొని పరిష్కరించేందుకు అధికారుల సంక్షేమ సంఘం ఎంతైనా ఉందని అందుకే ఈసంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు వారు పేర్కొన్నారు. సంఘ అధ్యక్షులుగా డిఆర్వో పుల్లయ్య, ఉపాధ్యక్షులు స్త్రీశిశు సంక్షేమశాఖ పిడి లీలావతిని, సెక్రెటరీగా డిఆర్‌డిఎ పిడి శ్రీదర్‌రెడ్డిని, జాయింట్ సెక్రెటరీగా డిసిహెచ్‌ఎస్ జప్రుల్లాను, కోశాధికారిగా పరిశ్రమల జిల్లా మేనేజర్ శ్రీనివాస్‌యాదవ్‌ను ఎంపిక చేసుకునా న్నరు. ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా నంద్యాల ఆర్డీఓ శ్రీనివాసులు, ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ సురేష్ బాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ మనోహార్, డిఐపిఆర్‌ఓ జయరావు, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు, జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ, జడ్పీ డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి, ఖజాన అధికారి లక్ష్మీదేవి, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.వెంకటరమణ,ఉద్యానవన అధికారి నాగరాజులతో పాటు పలువురు జిల్లా అధికారులు సంక్షేమ సంఘంలో అభివృద్ధిలో ఉన్నారు. వీరందరు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు.

## మొబైల్ యాప్ ద్వారా నేరుగా బ్యాంకు సేవలు

**కర్నూలు విద్య, జనవరి 30, ప్రభాతవార్తః** మొబైల్ యాప్ ద్వారా నేరుగా బ్యాంకు సేవలు అందించవచ్చని బ్యాంకు అఫ్ బరోడా చీఫ్ మేనేజర్ మన్మోహన్ గుప్తా అన్నారు. కర్నూలు నగరంలో బళ్లారి రోడ్‌లో ఉన్న బ్యాంకు అఫ్ బరోడా శాఖను స్థానిక జిల్లాపరిషత్ ఎదురుగా ఉన్న కేజి ప్లాజాలోకి సోమవారం మార్చడం జరిగింది. ఈశాఖ ప్రారంభోత్స వం సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరంగా కస్టమర్లకు సేవలందించడంలో తమబ్యాంకు ముందువరసలో ఉందన్నారు. తమబ్యాంకు పూర్తిగా కస్టమర్ల బ్యాంకు అని భారతదేశంలో 8400 శాఖలు, విదేశాల్లో 100 శాఖలు, హైదరాబాద్ జోన్ పరిధిలో 400 శాఖలు, ఆంధ్రప్రదేశ్ 260 శాఖలు, ఐదు ప్రాంతీయశాఖలు కలిగి ఉన్నాయన్నారు. కర్నూలులో తమశాఖ 1981లో ప్రారంభించామని గత 40 సంవత్సరాలుగా ఖాతాదారులకు సేవలు అందిస్తున్నామని మరిన్ని సేవలు అందించడానికి సాంకేతిక పరంగా నూతన ప్రాంగణంలోకి మార్చడం జరిగిందన్నారు. తమశాఖ తక్కువ వడ్డీరేటుతో బంగారు అభరణాలపై రుణాలు,కారులోన్లు, వ్యక్తిగత రుణాలు, మార్టిగేజ్ రుణాలు అందిస్తున్నామ న్నారు. కెఇ ప్రభాకర్, టిజి భరత్, బా ్యంకు చీఫ్ జనరల్ మేనేజర్ మన్మోహన్ గుప్తా,రీజినల్ హెడ్ ఎం.వి శేషగిరిరావు, చీఫ్ మేనేజర్ నరేష్‌గాంధీ, మేనేజర్లు ఎల్లప్ప, రాఘవేంద్ర, నజీర్, సిబ్బంది తదితరులు పాల్గొనా న్నరు.

## దైవ కానుకల కోరకు దౌర్జన్యం..

**కర్నూలు క్రైమ్,జనవరి,30,ప్రభాతవార్త :** కర్నూలు నగర ంలోని లక్ష్మీ నగర్‌లో ఉన్న క్రిస్టియన్ అ ంసెబ్లీ ప్రార్థన మందిరం సంబంధించిన సంఘం పెద్దలపై దాడి చేసి దైవ సేవకు ఇచ్చిన కానుకలను దౌర్జన్యంగా లాక్కెళ్ళినట్లు ఎం సత్యవతమ్మ సి ఉదయ్ కుమార్ జి చిన్నారి రావు దానమయ్య ఇమ్మానియేల్ ప్రసాదులు పేర్కొన్నారు.వారు మాట్లాడుతూ గత ఆదివారం ప్రార్థన మందిరం నందు ఆరాదన పూర్తయిన అనంతరం ధన వ్యామోహంతో ఎం లక్ష్మీనారాయణ కృష్ణయ్య రాంబాబు ప్రేమ సాగర్ గోరంట్ల మరికొంతమంది మాపై దాడి చేసి సంఘ కానుకలు మొత్తం 25వేల నగదును బలవంతంగా లాక్కొని పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంఘటన పై కరీంనగర్ నుండి మూడో పట్టణ పోలీసులకుసమాచారం ఇవ్వడం జరిగింది అన్నారు.లక్ష్మీనగర్ నందు గల స్థానిక నివాసం ఉంటున్న కుటుంబాల వ్యక్తులు 1955లోను క్రిస్టియన్ అసెంబ్లీ బ్రదర్ అండ్ చర్చిగా ప్రార్థన మందిరం ఏర్పాటు చేసుకుని ట్రస్ట్ నియమ నిబంధన ప్రకారం నిర్వహిస్తున్నాము. ఈ ట్రస్ట్ కోశాధికారి అయిన ఎం లక్ష్మీనారాయణ సంఘ నిధులను దుర్వినియోగం చేస్తూ పలు అక్రమాలకు పాల్పడ్డరు.ఈ కోశాధికారి చేస్తున్న అక్రమాలు నిరసిస్తూ ట్రస్ట్‌లోని ముగ్గురు ప్రతినిధులు ట్రస్టుకు రాజీనామ చేశారు. గతపది సంవత్సరాల నుంచి ట్రస్ట్‌లో ఎన్నో అవకతవకలు ఉన్నట్లు తెలుస్తుంది.ట్రస్టును నిజాలు చేసిన కోశాధికారి మాత్రం ఎటువంటి అధికారాలు లేకున్నా ధన వ్యామోహంతో ఈ దుస్సాహసానికి పాల్పడినట్లు వారు తెలిపారు. ఈ దాడులకు పాడుపడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు..

## ఆర్‌ఓఎఫ్‌ఆర్ భూముల్లో బోర్లు వేసిన ఐటిడిఏ

**మహానంది, జనవరి 30, ప్రభాతవార్తః** ప్రభుత్వం ఇచ్చిన ఆర్‌ఓఎఫ్‌ఆర్ భూముల్లో ఐటిడిఏ అధ్వర్యంలో బోర్లు వేశారు. మహానంది సమీపంలోని తెలుగుగంగకు కాల్వను అనుకొని ఉన్న ఇటీవల చెంచులకు ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలు పంపిణి చేయడం జరిగింది. ఐటిడిఏ రవీంద్రారెడ్డి అధ్వర్యంలో భూములను సాగులోకి తెచ్చేందుకు బోర్లు వేసే కార్యక్రమాన్ని చెపట్టినట్లు తెలిపారు. సాగుకు అనుకూలంగా ఉండేవిధంగా భూమిని చదునుచేసి అందులో రక రకాల పండ్లతోటలను పెంచి గిరిజనులకు అప్పగించేందుకు ఓ సంస్థ ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఇటీవల మహానందిలో గిరిజనులతో స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, పిఓ రవీంద్రారెడ్డి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో గిరిజనులను అన్నివిధాలుగా అదుకుంటామని తెలపడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఈబోర్లు వేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మండల తహశీల్దార్ జనార్ధన్‌శెట్టి, విఆర్వో మంద శివప్రసాద్, రెవిన్యూ సిబ్బంది తదితరులున్నారు.

## మహిళలు స్వశక్తితో ఎదిగేందుకే రుణాలు అందజేత

**నంద్యాల రూరల్, జనవరి 30, ప్రభాతవార్తః** మహిళలు స్వశక్తితో ఎదిగేందుకే శిల్పా మహిళా సహకార్ ద్వారా రుణాలు అందజేస్తున్నామని బ్యాంకు చైర్మన్ నాగిని రవిసింగారెడ్డి తెలిపారు. సోమవారం నంద్యాల పట్టణంలోని టెక్కెమార్కెట్‌యార్డులోని శిల్పా మహిళా సహకార్ బ్యాంకు ద్వారా 127 మంది మహిళలకు రూ.15 లక్షల చెక్కులను నాగినిరెడ్డి మహిళలకు అందజేశారు. ఈసందర్భంగా నాగినిరెడ్డి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి శిల్పా సేవా సమితి స్థాపించి ఎందరో మహిళలకు అర్థికంగా సహాయం అందించారని తెలిపారు. మహిళా సంఘం ఏర్పాటు చేసి వాటి ద్వారా మహిళలు వ్యాపారం చేసుకోవడానికి ఆర్థికసాయం అందజేస్తున్నామని రుణాలు తీసుకున్న మహిళలు సకాలంలో చెల్లిస్తే ఇతరులకు ఉపయోగపడుతుందన్నారు. రుణాలు తీసుకున్న మహిళలు ఆ రుణాలు తమ వ్యాపార అభివృద్ధి కొరకు ఉపయోగించుకోవాలని, రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మహిళా సంఘం డైరెక్టరు పూర్ణిమా, మేనేజర్ హరిలీలా, సేవా సమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, మహిళలు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**బండిఆత్మకూరు, జనవరి 30, ప్రభాతవార్తః** మండలంలోని సంతజూటూరు గ్రామంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టిన రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ సెక్రెటరీ, సర్పంచ్ యలగల రామచంద్రుడు దోమలు వృద్ధి చెందకుండా ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచు, పంచాయితీ సెక్రెటరీ సూచించారు. సోమవారం దోమల నివారణకు వీధి వీధిన ఆటోల ద్వారా స్లోగన్‌తో ఫాగింగ్ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను దృష్టిలోవుంచుకొని దోమల వృద్ధిచెందకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని దోమకాటు వల్ల డెంగ్యూ వ్యాధితో పాటు ఇతర ప్రమాదకరమైన విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని ముందుగా గ్రామంలో దోమల నివారణచర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రజల ఆరోగ్య విషయంలో ఆర్థికభారమైనప్పటికి ఎలాంటి పరిస్థితుల్లో అశ్రద్ధ చేయబోమని తెలిపారు. పంచాయితీ కార్యదర్శి శేషన్న పారిశుద్ధ్య పనులపై పర్యవేక్షణ పెంచడంతో పాటు దోమల నివారణకు ప్రత్యేక దృష్టిసారించారని తెలిపారు. గుంతల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి పెట్టుబడులపై అందోళన అక్కర్లేదు : డీఎం గిరిధర్

**కర్నూలు విద్య, జనవరి 30, ప్రభాతవార్తః** అదాని సంస్థలకు సంబంధించి షేర్లలో ఎల్ఐసి పెట్టుబడులకు సంబంధించి అందోళన అక్కర్లేదని కడప ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ కె గిరిధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధాని గ్రూప్‌యొక్క అన్ని కంపెనీలు గత అనేక సంవత్సరాలుగా రూ.30,127 కోట్ల విలువచేసే ఈక్విటీ మొత్తాన్ని కొనుగోలు చేసిందన్నారు. ఇప్పటి వరకు అధాని గ్రూప్‌కింద పెట్టుబడి పెట్టిన మొత్తం రూ.36,474.78 కోట్లని ఈపెట్టుబడులు హడావిడిగా చేసినవి కావన్నారు. ఏఏ రేటింగ్ అంటే చాలభద్రమైన పెట్టుబడులని ఐఆర్‌డిఏఐ నిబంధనల మేరకే పెట్టుబడులు పెట్టామన్నారు. ఎల్ఐసి 66 సంవత్సరాలుగా ఖచ్చిమైన పెట్టుబడి ప్రేమ్‌వర్కును అనుసరిస్తునే ఉందని దీర్ఘకాలిక దృక్పదంతో పెట్టుబడులు పెడుతుందన్న విషయం ముఖ్యమైందన్నారు. ఎల్ఐసి తన పాలసీదారుల, వాటాదారుల ఆర్థిక భద్రత కోసం బాధ్యతాయుతంగా వ్యవహారిస్తుందని ఈ విషయాన్ని ప్రజలు ఇని వ్వెస్టర్లు, పాలసీదారులు, గుర్తించాలని మేనేజర్ గిరిధర్ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## పౌర హక్కులపై అవగాహన సదస్సు

**బండిఆత్మకూరు, జనవరి 30, ప్రభాతవార్తః** పౌరహక్కులపై అవగాహన సదస్సును సోమవారం మండలంలోని ఏ కోడూరు గ్రామ పంచాయితీలో పంచాయితీ నందు పౌరహక్కులపై అవగాహన సదస్సును మండల అభివృద్ధి అధికారి వాసుదేవగుప్తా, ఎఎస్ఐ అక్బర్, గ్రామ సర్పంచ్ జ్ఞానభరణం అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ అర్టికల్ 17 ప్రకారం అంటరానితనం నిర్మూలించబడిందన్నారు. ప్రతిఒక్కరు తమ కుటుంబంలోని పిల్లలను చదివించుకోవాలని అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉందన్నారు. కుల మత తత్వం బేదం లేకుండా అందరు సమానం రాజ్యాంగం చెబుతున్న విషయాలను అందరు అవగాహన చేసుకోవాలని ప్రభుత్వాలు అణగారిన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నాయని వాటిని వినియోగించుకోవాల్సిన బాధ్యత వారికి ఉందని పథకాలను పూర్తిస్థాయిలో అందించేందుకు సహాయ సహకారాలు వారికి ఉంటాయని తెలియజేశారు.ప్రజలకు సంబంధించిన పౌరహక్కుల గురించి వివరించారు.ఈకార్యక్రమంలో పంచాయితీ అధికారులు, విఆర్వో అదిశేషయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలపై రైతులు మొగ్గు చూపండి

**వెల్దుర్తి,జనవరి30,ప్రభాతవార్త :** చిరుధాన్యాలపై రైతులు మొగ్గు చూపాలని జిల్లా వ్యవసాయాధికారి పి.యల్.వరలక్ష్మీ మ్మ అన్నారు.అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం పురస్కరించుకొని స్థానిక ఆర్‌బికె-1లో సోమవారం చిరుధాన్యాలపై మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాష అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు.చిరుధాన్యాల ఆవశ్యకతపై బాలురు,బాలికల ఉన్నతపాఠశాల నుంచి విద్యార్థినీ,విద్యార్థులతో కలిసి జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులతో ఆర్‌బికె వరకు ర్యాలీ చేపట్టారు.చిరుధాన్యాలను సూచిస్తూ ఏర్పాటుచేసిన చిరుధాన్యాల చక్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలు తినడం వల్ల రోగనిరోధకశక్తి గణనీయంగా పెరుగుతుందన్నారు.60 నుంచి 75 రోజుల్లో పంట కాపు వస్తుందన్నారు. జొన్నలు,సజ్జలు, రాగులు,కొర్రపరిగలు, సామలు,అరికలు, ఊదలు,అండుకొర్రలు చిరుధాన్యాల కింద వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ బెల్లం మహేశ్వరరెడ్డి,కర్నూలు డాట్ కో-ఆర్డినేటర్ డాక్టర్.ప్రసాద్,రాష్ట్ర వ్యవసాయకమీషనర్ కార్యాలయం ఏఓ విశేశ్వరప్ప,జిల్లా వ్యవసాయ సలహా మండలి,పట్టుపరిశ్రమ సభ్యులు డి.సమీర్‌రెడ్డి,పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్‌కుమార్,కర్నూలు డిఆర్‌సి ఏడిఏ వెంకటేశ్వర్లు,కర్నూలు ఏడిఏ బాలవర్ధిరాజు,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాష ,సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్,పత్తికొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.యస్.ఆరిఫ్,సిరికల్చర్ అధికారి విజయకుమార్,ఏఇఓ

## సన్మానం..సమస్యలు..!

**- గ్రామ అభివృద్ధికి సహకరిస్తాం ఎమ్మెల్యే**

**ఆదోని రూరల్,జనవరి 30,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం చేపట్టారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి,ఎంపిడిఓ గీతావాణిలకు కొత్తూరు గ్రామ సర్పంచ్ మహానందమ్మ భర్త నాగరాజ్ సన్మానం చేశారు. అనంతరం గ్రామ సమస్యలను ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి విన్నవించారు. గ్రామంలో విద్యుత్,డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికిఇ తీసుకెళ్లారు. గ్రామ అభివృద్ధికి ఎల్లవేళల సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సర్పంచ్ సన్మానం చేసి సమస్యను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయి మాట్లాడుతూ నాకు పార్టీలతో సంబంధం లేదని గ్రామ అభివృద్దే లక్ష్యమని గ్రామంలో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కార మార్గం చూపుతామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందచేస్తుందని ఈ పథకాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.

## లోకేష్ పాదయాత్రకు బ్రహ్మరథం

**ఆస్పరి,జనవరి 30,ప్రభాతవార్త :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,మాజీ ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని టిడిపి సీనియర్ నాయకులు తిమ్మన్న,వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి ముత్యాల రెడ్డి, నాయకులు సతీష్‌కుమార్‌లు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక గాంధీ పార్కులో ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువగళం పేరుతో పాదయాత్రచేపడుతున్న నారా లోకేష్‌కు యువత,కర్షకులు,బడుగు,బలహీన వర్గాల సమస్యలు తెలుసుకోవడానికే ప్రజల్లోకి రావడం జరిగిందన్నారు. పాదయాత్రతో వైసిపి పార్టీకి వణుకు మొదలైందన్నారు. మూడురోజులు చేపట్టిన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే వైసిపి నాయకులు,కార్యకర్తలకు భయం పుట్టిందన్నారు. జీఓ 1ని తెచ్చి పాదయాత్రను నిలుపుదల చేసేందుకు కుట్ర చేశారన్నారు. ఇలాంటి కుట్రలు చేస్తే ప్రజలు వైసిపి పార్టీకి బుద్ది చెబుతారన్నారు. ఇలాంటి జీఓలు ఎన్నితెచ్చినా చంద్రబాబు రోడ్‌షోలు, పాదయాత్రకు వచ్చే ప్రభంజనాన్ని ఎవ్వరు ఆపలేరని పేర్కొన్నారు. ఎంపిటిసి రహింతుల్లా,నాయకులు అంజినయ్య,నాగన్న, ఈశ్వర్, మారేష్,తలారి రామాంజనేయులు,నాగేంద్ర,ఫోటో వీరేష్,మహానంది,అట్టేకల్ విజయ్ తదితరులున్నారు.

## రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయండి

**చిప్పగిరి,జనవరి 30,ప్రభాతవార్త :** గతంలో మంజూరు అయిన కుందనగుర్తి అడ్డరోడ్డు నుండి కుందనగుర్తి గ్రామంలోకి వెళ్లే రహదారి మరమత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని సోమవారం స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఓ సుధాకర్‌రాజులకు ఆ గ్రామ సర్పంచ్ పురుషోత్తం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ నెల 17న శివరాత్రి పండుగ సందర్భంగా గ్రామంలో రథోత్సవం ఉందని,వచ్చి వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండ వెంటనే పనులు చేపట్టాలని కోరుతున్నట్లు తెలిపారు. రోడ్డు పనులు ఆలస్యం అయ్యేలాగైతే పంచాయతీ నిధులతో మట్టి గ్రావెల్ వేసుకొనుటకు అనుమతులు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.

## ఘనంగా మహాత్మగాంధీ వర్ధంతి

**హొళగుంద,జనవరి 30,ప్రభాతవార్త :** జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి వేడుకలు మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,సర్పంచ్ తనయుడు పంపాపతిలు మాట్లాడుతూ మహాత్మగాంధీ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రవన్యుడన్నారు. అలాగే ప్రజలు ఆయనను మహాత్ముడని,జాతిపిత అని ముద్దుగా పిలుచుకుంటారన్నారు. సత్యం,అహింస గాంధీ నమ్మిన సిద్ధాంతమన్నారు. సహాయ నిరాకరణ,సత్యాగ్రహం అతని ఆయుధాలన్నారు. కొళ్లాయి కట్టి చేత కర్రపట్టి నూలు వడికి మురికి వాడలు శుభ్రం చేసి అన్ని కులాలు,మతాలు ఒకటే అని చాటిచెప్పిన ఏకైక మహానీయుడు మహాత్మగాంధీ అన్నారు. అంతకుముందు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనాల్లో అసాంఘిక కార్యకలాపాలు

**మద్దికెర,జనవరి 30,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎస్‌సి హాస్టల్ కోసం నిర్మించిన భవనాలలో అక్కడ నిర్మానుషంగా ఉండడంతో ఆకతాయిలు అల్లరి మూకలకు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. గతంలో ఈ భవనాలు ఎస్‌సి బాలుర ఉన్నత వసతి గృహాల కోసం రూ.లక్షలు వెచ్చించి నిర్మించారు. ఎస్‌సి వసతి గృహం రద్దు చేయడంతో అక్కడే కొంతకాలంగా తహశీల్దార్ కార్యాలయం, రైతుభరోసా, సచివాలయాలు,ప్రభుత్వ భవనాలు లేక అక్కడే కార్యకలాపాలు చేపట్టారు. అయితే ప్రస్తుతం సచివాలయాలు తహశీల్దార్ కార్యాలయం, రైతుభరోసా భవనాలు తయారవడంతో ఏ శాఖ వారు ఆ శాఖ కార్యాలయానికి వెళ్లిపోయారు. ప్రస్తుతం ఈ భవనాలను నేటికీ ఉపయోగించకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని అక్కడ నివసిస్తున్న ప్రజలు వాపోయారు

## కుష్టువ్యాధి గ్రస్తులను గుర్తించండి

**దేవనకొండ,జనవరి 30,ప్రభాతవార్త:** గ్రామాల్లో కుష్టువ్యాధి గ్రస్తులను గుర్తించాలని డాక్టర్ రేష్మ సూచించారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టి రహిత దేశంగా చేయుటకు వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు ప్రతిగ్రామంలో కుష్టువ్యాధిపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలియజేశారు. వైద్య సిబ్బంది సమగ్ర సర్వే నిర్వహించి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి నివేదిక ఇవ్వాలన్నారు. కుష్టువ్యాధి రోగుల పట్ల ఎవరు కూడా వివక్షత చూపకుండ ప్రేమను చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్‌యూనిట్ అధికారి ఆస్పరి సాయిబాబా,హెల్త్ ఎడ్యుకేటర్ ఈశ్వరయ్య, సూపర్‌వైజర్లు హనుమంతమ్మ,ఉమాదేవి,శ్రీధర్,ఏఎన్‌ఎంలు వెంకటమ్మ,మాధమ్మ,సిబ్బంది పాల్గొన్నారు.

## జాతర సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులు

**హొళగుంద,జనవరి 30,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో శ్రీ సిద్దేశ్వర స్వామి జాతర సందర్భంగా వీదివీధిన డ్రైనేజీలు శుభ్రపరిచారు. తేరుబజార్‌లో ముళ్లకంపలు,చెత్తాచెదారం తొలగించి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో తేరుబజార్‌లు జాతరను పురస్కరించుకుని తేరుబజారు చుట్టూ పరిసర ప్రాంతాలను 35మంది పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లినట్లు తెలిపారు. శ్రీ సిద్దేశ్వర స్వామి ఆవరణం నుంచి ఎదురు బవసన్న గుడి వరకు దుమ్ము లేవకుండ నీటి ట్యాంకర్ ద్వారా నీరుచల్లినట్లు తెలిపారు. అలాగే దోమలు వ్యాప్తి చెందకుండ ఫాగింగ్ చేసినట్లు పేర్కొన్నారు. గ్రామస్తులు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. గ్రామంలో ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు..

## కుష్టురహిత దేశంగా తీర్చిదిద్దడానికి ప్రతిఒక్కరి కృషి అవసరం

**నంద్యాల రూరల్, జనవరి 30, ప్రభాతవార్తః**

భారతదేశాన్ని కుష్టురహితదేశంగా తీర్చిదిద్దడానికి ప్రతిఒక ్కరు కృషిచేయాలని జిల్లా వైద్యాధికారి డా.వెంకటరమణ పేర్కొన్నారు. మహాత్మగాంధీ వర్థంతిని జాతీయ కుష్టు దినోత్సవంగా జరుపబడుతున్న సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. ఈసందర్భంగా డా.వెంకటరమణ మాట్లాడుతూ జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు 15 రోజుల పాటు జిల్లావ్యాప్తంగా కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని వైద్యసిబ్బంది 15 రోజుల పాటు ప్రజలకు కుష్టువ్యాధిపై అవగాహన కల్పించాలని కోరారు. ఈసందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో కుష్టువ్యాధి నిర్మూలనకు సిబ్బంది కృషిచేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో జిల్లా కుష్టు, ఎయిడ్స్, టిబి అధికారి డా.బాలాజీ, డా.మల్లిఖార్జునరెడ్డి, డా.చంద్రశేఖర్, డా.రేఖ, డా.కాంతారావు, సిబ్బంది పి విజయ్‌కుమార్, గంగాదర్‌లు పాల్గొన్నారు. అలాగే నంద్యాల మండలంలోని పులిమద్ది జాతీయ కుష్టువ్యాధి జాతీయనిర్మూణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కమ్యూనిటిహెల్త్ అఫీసరు సుజాత, కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సర్పంచు రఘురామిరెడ్డి, ఎఎన్‌ఎం దస్తగిరమ్మ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమసేవా పథకాన్ని అందుకున్న ఏఓకు సన్మానం

**వెల్దుర్తి,జనవరి30,ప్రభాతవార్త :** గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్,జిల్లా జెడిఏ చేతుల మీదుగా ఉత్తమసేవా పథకాన్ని అందుకున్న మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాషకు సోమవారం పత్తికొండ వ్యవసాయమార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.యస్.ఆరిఫ్,ముస్లిం సోదరులతో కలిసి సన్మానం చేశారు.ఏఓకు శాలువ,పూలమాలతో సన్మానించించారు.ఈ సందర్భంగా జి.యస్.ఆరిఫ్ మాట్లాడుతూ రైతుల పట్ల చూపిస్తున్న అప్యాయత,మృదుస్వభావమే ఏఓ ఉత్తమ సేవా పథకాన్ని అందుకున్నట్లు చేసిందన్నారు.ఇంకా ఆయనకు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఏఓగా పథకాలు సాధించాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జియస్.ఆరిఫ్,మండల ఆవాజ్ కమిటీ అధ్యక్షులు సలాంమియ్య,వార్డుసభ్యులు మసాల బాష,షఫి,మౌలాలి,ఫరీద్,ఆలీ,ఆఖాని తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి

**ఆస్పరి,జనవరి 30,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో 30పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని సోమవారం ఎంపిటిసి నరసన్న స్పందనలో కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ-ఆదోని బిటి రోడ్డు నుండి తురవగల్లు వరకు మంజూరైన తారురోడ్డుకు తక్షణమే పనులు చేపట్టాలన్నారు. అలాగే 2022-23కు సంబంధించి పత్తి,వేరుశనగ,ఆముదం తదితర పంటలు నష్టపోయారన్నారు. ఆస్పరి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి పంటనష్ట పరిహారం మంజూరు చేయాలన్నారు. తంగరడోనలో పశువుల ఆసుపత్రిని మంజూరు చేయాలన్నారు. మండలంలో 8రోడ్లు మంజూరయ్యాయని వాటికి వెంటనే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్‌కు విన్నవించారు.

## కుష్టువ్యాధిపై అవగాహన సదస్సు

**హొళగుంద,జనవరి 30,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో స్థానిక బస్టాండ్ వద్ద కుష్టువ్యాధిపై అవగాహన సదస్సును మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, సర్పంచ్ తనయుడు పంపాపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మగాంధీ కుష్టువ్యాధి గ్రస్తులకు చేసిన సేవలను స్మరించుకుంటూ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కుష్టివ్యాధిని సులభంగా గుర్తించవచ్చని దీనిని ఎండిపి చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చన్నారు. మన జిల్లాలో ఉన్న అన్ని కుష్టువ్యాధి కేసులను ప్రారంభ దశలో నయం చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. కుష్టువ్యాధి లక్షణాలు స్పర్శలేని మచ్చ,ముఖం,చెవులు,యద,వీపు మీద నొప్పి లేని బుడిపెలు, కనుబొమ్మలు రాలిపోవుట,కాళ్లు,చేతులు తిముర్లు, వాపులు, ముక్కుదూలం అణగిపోవుట, గాలిఆడకపోవడం, బ్రొటనవేలు, చిటికెన వేలు,మణికట్టు పని చేయకపోవడం,కాలి వేళ్లు నేలకు రాకపోవడం,పాదాలపై బొబ్బలు రావడం కుష్టువ్యాధి మైకోబ్యాక్టీరియం లేప్రే అను బ్యాక్టీరియా వలన వస్తుందనా న్నరు. ఈ క్రిములు తుమ్మడం,దగ్గడం వలన వ్యాప్తి చెందుతాయన్నారు. కుష్టువ్యాధి లక్షణాలు కనిపించుటకు 3-5సం॥లు పట్టవచ్చన్నారు. దీనికి అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎండిటి మందులు పూర్తిగా ఉచితంగా లభిస్తాయన్నారు. వైద్యులచే నిర్ధారణ అయిన పిదప మొదటి నెల వైద్యుని వద్ద,రెండో నెల నుండి ఏఎన్ఎం ద్వారా ఇంటివద్దకే ఈ మందులు తీసుకోవచ్చన్నారు. ఈ మందులు క్రమం తప్పకుండా వాడాలని వారు పేర్కొన్నారు.ఎంపిహెచ్ఏ ఎఫ్‌లు ఈరమ్మ,సుజాత, మంగమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు మౌనిక,జయలక్ష్మి,షీరిన్‌తాజ్,ఆశా వర్కర్లు బిటి ఫాతిమా,రిజ్వాన,బిటి రజియా,మహాలక్ష్మి,మంగమ్మ,లక్ష్మీ, పర్విన్ తదితరులున్నారు.

## జగన్‌రెడ్డి చీకటి జీఓ 1ని రద్దు చేయాలి

**నందికొట్కూరు,జనవరి 30,ప్రభాతవార్త:** జగన్‌రెడ్డి చీకటి జీఓ నెం.1ని వెంటనే రద్దు చేయాలని సి.పి.యం.జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు ఎం.నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, కె.బాస్కర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మృతవీరుల దినం మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా స్తానిక పార్టీ కార్యాలయం నుండి నోటికి నల్ల గుడ్డలు ర్యాలీగా బయలుదేరి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ ఒకటి ప్రజాస్వామికులపై నిర్బంధంగా ఉన్న చీకటి జీవో అని ఈ జీఓలో రహదారులు, వీధుల్లో సమావేశాలు, ర్యాలీలు, సభలు నిర్వహించ కూడదని పేర్కొన్నారని, సుప్రీం కోర్టు విచారించి వివరణ ఇచ్చిన 1861 పోలీసు చట్టం సెక్షన్ 3 ఇచ్చిన అధికారులతో సోక్షన్ 30 ప్రకారం నిర్బంధాన్ని తీసుకు రావడం పోరాడే శక్తులు ప్రజాస్వామిక శక్తులు గొంతులు నొక్కడమేనన్నారు. ఇలాంటి జీఓను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బెస్తరాజు, ఎం.కర్ణ, ప్రసాద్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నిద్రమత్తులో వైద్య శాఖ

**మద్దికెర,జనవరి 30,ప్రభాతవార్త :** మద్దికెర మండలంలో వైద్య శాఖ నిద్రమత్తులో ఊగిసలాడుతుందని ప్రజలు వాపోతున్నారు. జాతిపిత మహాత్మగాంధీ కుష్టి వ్యాధిగ్రస్తులకు చేసిన సేవలను స్మరించుకుంటూ వైద్యశాలలో మరియు సచివాలయాల్లో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు జనవరి 30నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఒకట్రెండు వైద్యశాలలు,సచివాలయాల్లో తూతూమంత్రంగా వచ్చి ఫోటోలకు ఫోజులిచ్చి వెళ్లిపోయారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇవేకాకుండా ప్రభుత్వం వైద్య శాఖకు వివిధ కార్యక్రమాలను ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ మండలంలో ఎక్కడ గాని ఏ వ్యాధికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం లేదు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు కూడా ఎక్కడా నిర్వహించడం లేదు. పత్రికల్లో ప్రచారం వద్దంటూనే చేయవలసిన కార్యక్రమాలను చేయకుండ తప్పించుకుంటున్నారు. వైద్యశాఖలోని అధికారులు వైద్య రంగానికి ఎంతో ప్రాధాన్యతనిస్తూ జగనన్న ప్రభుత్వంలో అధికారులు నిర్లక్ష్యంగా విధులు నిర్వహించడంపై ప్రజలు కస్సు బుస్సు మంటున్నారు.

## దిమ్మెల దశలోనే చెత్త సేకరణ కేంద్రాలు

**కొత్తపల్లి,జనవరి 30,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చెత్త సేకరించి వాటి నుంచి సంపద సృష్టించేందుకు చర్యలు తీసుకుంటున్న కొన్ని గ్రామాల్లో తయారీ కేంద్రాలు దిమ్మెల దశలోనే నిలిచిపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. మండలం లోని ఎదురుపాడు, శివపురం గ్రామాలలో గత ప్రభుత్వం నాలుగు ఏళ్ళ క్రితం చెత్త సేకరణ కేంద్రాల నిర్మాణ పనులు చేపట్టింది. అయితే పనులు పూర్తికాక దిమ్మెల దశలోనే ఆగిపోయాయి. దీంతో గ్రామాలలో సేకరించిన చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారివేయడంతో రహదారుల వెంట దుర్గంధం వెదజల్లుతు ఇబ్బంది కరంగా మారిం దని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ఆగిపోయిన నిర్మాణపు పనులు చేసి చెత్త నుండి సంపద వచ్చేల చూడాలని గ్రామస్తులు కోరారు.

## ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలి

**- జిల్లా జూనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ గోవర్ధన్**

**తుగ్గలి,జనవరి 30,ప్రభాతవార్త :** ఉపాధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని జిల్లా జూనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ గోవర్ధన్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని ఉపాధి హామీ కార్యాలయం నందు ఏపిఓ రామకృష్ణ ఆధ్వర్యంలో టిఏలు,ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు రూ.257లు వేతనం పడేలా చూడాలని సూచించారు. ఫీల్డ్ నందు కొలతలు తప్పనిసరిగా ఉండాలన్నారు. 2023-24కి సంబంధించిన వర్క్‌లేని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు వీలైనంత త్వరగా వర్కులను వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈసి ప్రదీప్ కుమార్,టిఏలు ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో గాంధీ వర్ధంతి

**ఆదోని రూరల్,జనవరి 30,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. సోమవారం స్థానిక గాంధీ పార్కు నందు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ భాద్యులు నీలకంతప్ప మాట్లాడుతూ జాతిపిత మహాత్మగాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అలాగే పిసిసి అధ్యక్షులు పిలుపుమేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది. ఆదోని మీదుగా సాగిన భారత్ జోడోయాత్రలో పాల్గొన్న ప్రతిఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు దిలీప్‌దోకా,యువజన కాంగ్రెస్ కార్యదర్శి మారుతిరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి సాయినాథ్,యువజన నాయకులు దేవిశెట్టి వీరేష్,సహాయ కార్యదర్శులు నిసార్ అహ్మద్,మద్దిలేటి,ఐఎన్‌టియుసి జయరాం,ఇర్ఫాన్,రాము తదితరులున్నారు.

## విద్యతోనే అభివృద్ధి సాధ్యం




**ప్యాపిలి జనవరి30(ప్రభాతవార్త):** ఉన్నతవిద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమని సిఐ శ్రీరాములు, తాహసిల్దార్ చంద్రశేఖర్‌వర్మలు అన్నారు. ప్యాపిలి పట్టణంలోని హరిజనవాడలో సోమవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరు సమానమేనని, సామాజిక వివక్షత పాటిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దేశ పౌరులందరికి సమానమైన హక్కులను రాజ్యాంగం ద్వార కల్పించారని, అసమానతలను పాటిస్తే కేసులు నమోదు చేస్తారని తెలిపారు. పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాడానికి తల్లితండ్రులు కృషి చేయాలని కోరారు. చెడు మార్గాలలో వెళ్ళితే కేసులతో ఇబ్బ ందులు పడాల్సి వస్తుందన్నారు. పౌరహక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అన్ని వర్గాలు కలిసికట్టుగా ఐకమత్యంగా ఉంటూ పరస్పర సహకారంతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఎస్సై రాకేష్, ప్రజలు పాల్గోన్నారు.

## బోయ, వాల్మీకి వర్గాల స్థితిగతుల అధ్యయనం

**వన్ మ్యాన్ కమిషన్ ఐ.శామ్యూల్ ఆనంద్ కుమార్**



**కర్నూలు, జనవరి 30, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని బోయ మరియు వాల్మీకి వర్గాల స్థితిగతులను అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమీషన్ ఏర్పాటు చేసిందని వన్ మ్యాన్ కమిషన్ రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ అధికారి ఐ.శామ్యూల్ ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వన్ మ్యాన్ కమిషన్ పబ్లిక్ హియరింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వన్ మ్యాన్ కమిషన్ చైర్మన్ ఐ.శామ్యూల్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని బోయ, వాల్మీకి వర్గాల స్థితిగతులను అధ్యయనం చేసేందుకు అలాగే ఇక్కడికి హాజరైన బోయ, వాల్మీకి వర్గాల నాయకుల నుండి అభిప్రాయాలను మరోవైపు గిరిజన సంఘాల నాయకుల అభిప్రాయాలను కూడా తీసుకొని అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని మీరు వెల్లడించిన అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళడానికి ఈరోజు ఏకసభ్య కమిటీ నిర్వహించే సమావేశం యొక్క ముఖ్య ఉదేశ్యమని అన్నారు. సమావేశానికి హాజరైన బోయ మరియు వాల్మీకి వర్గాలను ఎస్టీలో చేర్చే అంశం మీద అభిప్రాయాలు తెలియచేయాలని కోరగా ప్రధానంగా బోయ మరియు వాల్మీకి వర్గాల సంఘం నాయకులు మాట్లాడుతూ.. గతంలో మేము అందరము ఎస్టీ జాబితాలోనే ఉన్నామని 1970 సంవత్సరంలో డీ-నోటిఫైడ్ ట్రైబ్ గా పేర్కొంటూ బిసి లో చేర్చారని అన్నారు. అయితే పక్క రాష్ట్రాలకు చెందిన బోయ మరియు వాల్మీకి వర్గాల ప్రజలు ఇప్పటికీ కూడా ఎస్టీ జాబితాలో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా తమను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని ఎస్టీ హోదా పునరుద్ధరణతోనే బోయ మరియు వాల్మీకి వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధ్యం అవుతుందని విజ్ఞప్తి చేశారు. మరోవైపు గిరిజన సంఘాల నాయకులు కూడా తమ అభిప్రాయాలను వన్ మ్యాన్ కమిషన్ దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు రంగయ్య, జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు, ఏపి స్టేట్ వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ మధుసుధన్, కర్నూలు ఆర్డిఓ హరిప్రసాద్, బిసి సంక్షేమ అధికారి వెంకట లక్ష్మమ్మ, బోయ మరియు వాల్మీకి సంఘాల నాయకులు, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

**ఇతర కులాలని ఎస్టీ జాబితాలో చేర్చరాదు**
**జాతీయ లంబాడి సంఘం డిమాండ్**

వన్ మ్యాన్ కమిషన్ ఆనంద్ శామ్యూల్‌ను గిరిజన తండా నాయకులు కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జాతీయ లంబాడి సంఘం రాష్ట్ర నాయకులు ఆర్ యోగేష్ నాయక్ మాట్లాడుతూ గత తెలుగు దేశ ప్రభుత్వం చేసిన తప్పిదమే ఈ ప్రభుత్వం చేస్తుందని తెలిపారు నాగరికతకు సమాజానికి దూరంగా ఉన్న గిరిజనుల జాబితాలో ఇతర కులాలని చేర్చడం చాలా బాధాకరమని, దశాబ్దాలు దాటుతున్న గిరిజనులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని నూతన రాష్ట్రము ఏర్పడిన తర్వాత గిరిజన జీవితాలు అంధకారంలోకి వెళ్లాయని ప్రస్తుత ప్రభుత్వం గిరిజన జీవన విధానానికి సరిపోయే విధంగా సంక్షేమ పథకాలు రూపొందించడం లేదన్నారు.

## మైనర్ డ్రైవింగ్ లపై స్పెషల్ డ్రైవ్ ....



**కర్నూలు క్రైమ్, జనవరి, 30, ప్రభాతవార్త ః-** కర్నూలు పట్టణ పరిధిలోని రోడ్డు ప్రమాదాలను నివారిండానికి కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ నాగభూషణం ఆధ్వర్యంలో కర్నూలు ట్రాఫిక్ పోలీసులు కర్నూలు నగరంలోని ముఖ్యమైన ప్రదేశాల్లో మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి మోటారు వాహనాల చట్టం ఉల్లంఘినల పై సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ భాగంగా కర్నూలు నగరంలోని రాజ్ విహార్ సర్కిల్‌లో మోటారు వాహనాల పై ట్రీపుల్ రైడింగ్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న 30 మంది మైనర్ల పై ట్రాఫిక్ నింబంధనల ఉల్లంఘనల కేసులు నమోదు చేసి రూ.16050 జరిమానా విధించడం జరిగింది. మైనర్ డ్రైవింగ్ చేసిన వాహనదారులకు కర్నూలు నగరంలోని కొత్తపేట దగ్గర ఉన్న కర్నూలు ట్రాఫిక్ పోలీస్ సేషన్ దగ్గర ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని త్రిబుల్ డ్రైవింగ్ చేయకూడదు సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయకూడదు రాంగ్ రూట్ వెళ్లకూడదని హెల్మెట్ ధరించవలెనని రోడ్డు ప్రమాదముల వలన నష్టముల గురించి కర్నూలు ట్రాఫిక్ డిఎస్పీ వివరించారు. ప్రత్యేకంగా మైనర్ డ్రైవింగ్ చేసిన వాహన చోదకుల తల్లిదండ్రులను పిలిపించి వారికి పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని సూచించడం జరిగింది.

## కర్ణాటక మద్యం పట్టివేత

**ఆదోనిటౌన్, జనవరి30, ప్రభాతవార్త ;** ఆదోని సెబ్ అధికారులు సోమవారం జరిపిన దాడుల్లో ఒకరిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ విలేకరులకు తెలిపారు. ఆదోని మండలంలోని చిన్నహరివాణం క్రాస్ రోడ్డు వద్ద అల్బానూరు గ్రామానికి చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తి స్కూటర్ మీద 192 కర్ణాటక మద్యం ప్యాకెట్లు ఒక లగేజీ బ్యాగ్‌లో రవాణా చేస్తుండగా గుర్తించి అతనిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్ఐ శివప్రసాద్, సిబ్బంది ఉన్నారు.



## గాంధీజీ అడుగుజాడల్లో మనమంతా నడుచుకోవాలి : ఎమ్మెల్యే శ్రీదేవి

**వెల్దుర్తి, జనవరి30, ప్రభాతవార్త :** గాంధీజీ అడుగుజాడల్లో మనమంతా నడుచుకోవాలని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం ఆమె బాపూజీ వర్ధంతి సందర్భంగా జడ్పీటిసి సభ్యులు దాదిపోగు సుంకన్న, మండల అధికారులు, నాయకులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ నాడు గాంధీజీ అహింసమార్గంలో ఉద్యమాలు చేసి జైళ్లకు సైతం వెళ్లి మనదేశస్వాతంత్ర్యం కోసం పోరాటం చేశాడన్నారు. ఏనాడు హింసమార్గంను గాంధీజీ ఎంచుకోలేదన్నారు. గాంధీజీ ఆశయసాధనకు నేటి యువత పాటుపడాలన్నారు. అదేవిధంగా శ్రీ విద్యానికేతన్, శారదావిద్యానికేతన్ పాఠశాలల్లో గాంధీజీ వర్ధంతిని జరుపుకున్నారు. ముందుగా పాఠశాలలో గాంధీ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించాక, మెయిన్‌బజార్‌లో ఏర్పాటుచేసిన గాంధీజీ విగ్రహానికి, పొట్టిశ్రీరాముల విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. గాంధీజీ ఆత్మశాంతికి వారు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు, పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఐఓఆర్డీ నరసింహులు, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి, పిఆర్ ఏఇ సురేంద్రరెడ్డి, అల్లుగుండు వైకాపా నాయకులు శ్రీరాంరెడ్డి, పట్టణ వైకాపా కార్యదర్శి వెంకటనాయుడు, శ్రీ విద్యానికేతన్, శారదావిద్యానికేతన్ పాఠశాలల నిర్వాహకులు హరినాథ్, జలప్రతాప్, కాత్యాయిని, హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పిస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవితో జడ్పీటిసి. అధికారులు, నాయకులు

## ప్రజాసమస్యల పరిష్కారం మన భాధ్యత..!

**- సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్**

**ఆదోని రూరల్, జనవరి 30, ప్రభాతవార్త :** స్పందనలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండ ఎప్పటికప్పుడు స్పందన అర్జీలను పరిష్కరించి అర్జీదారులను సంతృప్తిపరిచేలా చూడాలని సబ్ కలెక్టర్ కార్యాలయ అభిషేక్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ వారంలోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్‌లోని అధికారులందరు స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిచ్చి ప్రజల అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏలోకి రాకూడదన్నారు. స్పందన అర్జీలకు సంబంధించి ఎక్కువగా రెవెన్యూ సమస్యలున్నాయని రెవెన్యూ అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగ నాణ్యతగా అర్జీలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామ, మండల స్థాయిలోనే సచివాలయం, మండల కార్యాలయంలో స్పందన కార్యక్రమం జరుగుతుందని ప్రజలు గ్రామస్థాయిలో పరిష్కరించే సమస్యలను డివిజన్ స్థాయి వరకు వస్తున్నారని మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలు మాత్రమే డివిజన్ స్థాయి వరకు రావాలన్నారు. గ్రామస్థాయిలోనే స్పందన కార్యక్రమం ప్రతిరోజు మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జరుగుతుందన్నారు. మొబైల్ మేజిస్ట్రేట్ సద్వినియోగం చేసుకుని సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కారం చేసుకోవాలన్నారు. అనంతరం భాదితుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి గోవింద్‌సింగ్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీరామ్ మోహన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, ఆర్టీఓ శివారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ రమాదేవి, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చేతన్‌ప్రియ, ఏఎస్ డబ్ల్యుఓ సుధాకర్, సీనియర్ సహాయకులు రామయ్య తదితరులున్నారు.



భాదితుల నుండి అర్జీలను స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

## ప్రజా సంక్షేమమే వైకాపా ధేయ్యం

**- ఎమ్మెల్యే శిల్పా**

**వెలుగోడు, జనవరి30, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తూ ప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధేయ్యమని శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. సోమవారం వెలుగోడు పట్టణంలోని సీపీనగర్‌లో గడపగడప మన ప్రభుత్వం 77వ రోజు కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రాకతో మహిళలు పూలతో స్వాగతం పలకగా ఎంపీపీ లాలం రమేష్, రాంమోహన్‌రెడ్డి, షాదిఖానా అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, షంషీర్‌అలి, గోవర్ధన్‌లు పుష్పగుచ్ఛాలు అందించారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఇంటింటావెళ్ళగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తమకు ఎంతో మెలు కలుగుతుందని ప్రతి గడపలోనే ప్రజలు అనందాన్ని , సంతోషాన్ని అయనతో పంచుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి నవరత్నాలు పేరిటా సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన హామీలను 95 శాతం పూర్తి చేసి దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారన్నారు. గ్రామాలలోని సమస్యలు గ్రామాలలోనే పరిష్కరించడానికి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్లను ఏర్పాటు చేసి ప్రజలకు సమానంగా సేవలు అందిస్తూ దేశంలోనే ప్రథమ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డికి ఘనత దక్కిందన్నారు. ఇంకా ఏవైన సమస్యలు ఉన్న, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులు సక్రమంగా చేరుతున్నాయో తెలుసుకోవడానికి ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలను ప్రజల వద్ద వెళ్ళడానికి గడపగడప కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గడపగడపలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వెంటనే వాటిని పరిష్కరించాలని సంబందిత అధికారులకు అదేశించారు.

వెలుగోడు తెలుగుగంగ జలాశయంలో 9లక్షల చేపపిల్లను వదిలిన **ఎమ్మెల్యే శిల్పా**-తతెలుగుగంగ జలాశయ అంతర్భాగమైన వెలుగోడు జలాశయంలో సోమవారం శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా గంగమ్మ కుప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాని ్న అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకం ద్వారా ఈ చేప పిల్లలను జలాశయంలో విడుదల చేయడం జరిగిందన్నారు. చేప పిల్లలు 80-100 సీసీ సైజ్ గల ద్వారా, కట్ల, రోహు, మిరియాల (ఎర్రమోసు, తెల్లమోసు, బొచ్చె) రకాలకు చెందిన సుమారు 9లక్షల చేపల పిల్లలను వదలివేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అభివృద్ధి అధికారి భరత్‌లాల్ నాయక్, మత్స్యకారులు పాల్గొన్నారు.

అయాకార్యక్రమాలలో వెలుగోడు మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ వేల్పుల జయపాల్, ఎంపీపీ లాలం రమేష్, సింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వరరెడ్డి, వైకాపా మండల పట్టణ అధ్యక్షులు అంబాల ప్రభాకరరెడ్డి, ఇలియాస్‌ఖాన్, వైకాపా ప్రధాన కార్యదర్శి రాంమోహన్‌రెడ్డి, దేశం తిరుపంరెడ్డి, ఎంపీటీసీలు శంకర్‌నాయక్, చాంద్‌బాషా, నసురుద్దీన్, రాజేష్ షంషీర్‌అలి, ఖాదర్‌వలి లాడెన్ , మోతుకూరు ఎం సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి బోగోలు శివశంకర్‌నాయుడు, అసీఫ్ అలి ఖాన్, రైతు సంఘం అధ్యక్షులు తెలుగు వెంకటరమణ, తెలుగు శ్రీనివాసులు, తెలుగు నాగరాజు, గోవర్ధన్, రఘుస్వామిరెడ్డి, పులి సుబ్బారెడ్డి, వెల్డర్ ఖాదరవలి, వలి, , గోవిందు, ఫయాజ్ వైకాపా నాయకులు, కార్యకర్తలు, ఎంపీడీఓ అమానుల్లా, డీటీ శ్రీనివాసులు, అర్‌డబ్ల్యుఎస్ ఏఈ పక్కీరయ్య, ఏఈ రవీంద్రనాయక్, ఏఈఓ సునీతా, ఏఈ రవీంద్రనాయక్, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, వెలుగోడు కార్యదర్శి హరిలీలా, అయా సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది, వాలంటీర్లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



ప్రభుత్వం అందించిన లబ్దిని వివరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

## రైతన్న కళ్ళల్లో ఆనందం చూడటమే జగన్ ధ్యేయం



**నంద్యాల, జనవరి 30, ప్రభాతవార్తః** జగనన్న అంటే గుర్తుకు వచ్చేది సంక్షేమ పథకాలు, అభివృద్ధి రైతన్న కళ్ళలో ఆనందం చూడడమే ముఖ్యమంత్రి ధే య్యయమని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ మండలి చైర్మన్‌గా దేరెడ్డి మహేశ్వర్‌రెడ్డి మరియు పాలక వర్గ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. నంద్యాల మండలం పోలూరు గ్రామం నుంచి నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన దేరెడ్డి మహేశ్వర్‌రెడ్డి వందలాది మంది బైకు ర్యాలీగా బయలుదేరి ఎమ్మెల్యేను కలిసి స్వాగతం పలికారు. వైస్ చైర్మన్‌గా చిన్న నాగన్న, డైరెక్టర్లుగా బొల్లి మునయ్య, కొత్త కృష్ణమూర్తి, చిలమకూరు వెంకటేశ్వర్‌రెడ్డి, బచ్చు శ్రీనివాస్ చక్రవర్తి, జల్లిపల్లి దీలీప్‌కుమార్, కత్తి శంకర్, జాగలి లింగమ్మ, చిక్కొం లక్ష్మీప్రసన్న, రాజేశ్వరమ్మ, మమత, షెక్ సర్దాజ్ జీ, షేక్ కౌసర్, బిలావత్ హైమావత్‌లు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేతో పాటు ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే తనయుడు శిల్పా కార్తీక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, జడ్పీటిసి గోకుల కృష్ణారెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, గోస్పాడు ఎంపీపీ అర్థర్ సైమన్, ఏపీఎస్‌పిడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టరు సునీత అమృతరాజ్, ఫుడ్ ప్రాసెసింగ్ చైర్మన్ కల్లూరి రామలింగారెడ్డిలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు తమ నాయకత్వం మీద విశ్వాసం ఉందని చెప్పడానికి 2004, 2009, 2019లో అధికారాన్ని కట్టబెట్టారని పేర్కొన్నారు. దౌర్జన్యాలు, బెదిరింపులు, కబ్జాలు, కాం ట్రాక్టర్లను భయపెట్టడం, కమీషన్లు గుంజుకోవడం ఏవరు చేస్తున్నారో ప్రజలకు బాహాటంగా తెలుసని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఏవరైనా విమర్శంచాలంటే ముందుగా వారు ఆత్మవిమర్శ చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకులకు విమర్శించే అర్హత ఉందా అంటూ ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల 50శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తు అత్యధిక పదవులను కల్పించిన ఘనత వైసీపీ పార్టీదే అని పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ సభ్యులు అభివృద్ధి పనులు చేసి రైతుల సంక్షేమానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత నివ్వాలి

**సచివాలయ ఉద్యోగులపై ఫిర్యాదులు రాకుండా సక్రమంగా పని చేయాలి - జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి**



**కర్నూలు, జనవరి 30, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన స్పందన కార్యక్రమం లో ప్రజల నుండి సమస్యలకు సంబంధించిన వినతులను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండలాల్లో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. అర్జీల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ స్పందన అర్జీల పరిష్కారం, ఇతర అంశాలపై జిల్లా అధికారులతో నేరుగాను, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారుఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా, మండల స్థాయి అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది స్పందన కార్యక్రమానికి ప్రాధాన్యత నిచ్చి సమస్యలను వేగవంతంగా, నాణ్యంగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు..ఒక్క సమస్య మాత్రమే రీ ఓపెన్ అయిందని, ఇక ముందు ఆ ఒక్కటి కూడా రీ ఓపెన్ కాకూడదని జాయింట్ కలెక్టర్ సూచించారు. సచివాలయ సిబ్బంది సరిగా స్పందించడం లేదని ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.. అదే విధంగా వీఆర్వో లు కార్యాలయాలకు పలు సార్లు ప్రజలను తిప్పించుకుంటున్నారని, వాలంటీర్లు కూడా సరిగా స్పందించడం లేదని పలు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.. ఫిర్యాదులు రాకుండా సిబ్బంది సక్రమంగా పని చేసేలా సంబంధిత జిల్లా అధికారులు, ఆయా మండలాల ఎంపిడిఓ లు, తహసీల్దార్లు చర్యలు తీసుకోవాలని జేసీ ఆదేశించారు. జగనన్నకు చెపుదాం ద్వారా సిఎం కార్యాలయం నుండి వచ్చి జిల్లాకు చెందిన స్పందన అర్జీలను వెబ్ సైట్ లో ప్రతి రోజూ చూడాలని, ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న అర్జీ లను త్వరిత గతిన పరిష్కరించాలని జేసీ అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల ముఖ హాజరు కు సంబంధించి నమోదు శాతం తక్కువగా ఉందని, ఉద్యోగుల ందరూ తప్పనిసరిగా యాప్ లో నమోదు చేసుకోవాలని జేసీ ఆదేశించారు.

## మండలకేంద్రంలో పడకేసిన పారిశుద్ధ్యం

**- పట్టించుకోని అధికారులు**

**గడివేముల, జనవరి30, ప్రభాతవార్త ;**

పేరుకే మండలకేంద్రం. గడివేములలోని స్థానిక విద్యుత్‌శాఖ కార్యాలయం కాలనీలో రోడ్డు పూర్తిగా మురుగు నీటితో అపరిశుభ్రంగా తయారయ్యాయి. ఆ మురికి నీటిలో ప్రజలు ఇళ్ల నుంచి బయటకి రాలేని పరిస్థితి. అటుగా ఎవరైనా వాహనదారులు వెళ్లాలి అంటే కూడా భయపడే పరిస్థితి. ఆ ప్రాంతంలో నిల్వ ఉన్న మురికి నీటి వల్ల ఆ కాలనీవాసులకు దోమల బెడద తీవ్రమయ్యింది. అలాగే ఈ నీటి నిల్వల వల్ల విషజ్వరాలు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ఎక్కువగా ప్రబలుతాయని ఆ కాలనీవాసులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు ఇకనైనా నిద్రమత్తు వీడి పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని కాలనీవాసులు కోరారు. రోడ్డుకి సైడ్ కాలువలు ఏర్పాటు చేసి నీటిని రోడ్లపై పారకుండా, నీరు నిల్వ ఉండకుండా చేయాలన్నారు. సమస్యను పరిష్కరించే తీరిక అధికారులకు లేకుండా పోయిందని, ఆఫీసులకు వచ్చామా ఏదో కొద్దిపాటి పని చూసుకున్నామా, వెళ్లిపోయామా అన్నచందంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు గ్రామాల్లోని ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మట్టి మాఫియాపై అధికారులు కొరడా

**తుగ్గలి, జనవరి 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామ చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా హిటాచితో మట్టిని తవ్వి వివిధ గ్రామాలకు తరలిస్తూ కాంట్రాక్టర్లు లక్షలు సొమ్ము చేసుకుంటున్నారని ఆ గ్రామ ప్రజలు వాపోతున్నారు. దీంతో అధికారులు సంబంధిత ఇరిగేషన్ డిఈ చంద్రశేఖర్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు భాష, ఆంజనేయులు, ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, విఆర్ఓ రాజ్‌కుమార్ నాయక్‌లు బొందిమడుగుల చెరువులో మట్టి తవ్వకాలకు ఉపయోగిస్తున్న ఒమేగా కంపెనీకి చెందిన హిటాచిని సీజ్ చేయడం జరుగుతుందని ఇరిగేషన్ డిఈ చంద్రశేఖర్ తెలిపారు. చెరువులలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## ముగిసిన జిల్లా తృతీయ మహాసభలు

**పత్తికొండ, జనవరి 30, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా తృతీయ మహాసభలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాచపాలెం చందశ్రేఖర్‌రెడ్డి, వల్లూరు శివప్రసాద్‌లు ఆమోదించడం జరిగింది. అధ్యక్షుడుగా కలం ప్రహ్లాద్, ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి సత్యనారాయణలు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇంకా జిల్లా ఉపాధ్యక్షులుగా కెసి మల్లికార్జున, సయ్యద్ జహీర్ అహమ్మద్, కె శంకరరావు, వెంకటరాముడు, కార్యదర్శులుగా పుల్లా రామాంజినేయులు, సోమ భూపాల్, జెవి కృష్ణయ్య, రాజా రమేష్, కార్యవర్గ సభ్యులుగా సుధాకర్ బాబు, రాణి లీల, ప్రేమ్ చంద్, సుంకన్న, మద్దిలేటి, మండ్ల వెంకటేష్, హసీనా బి, గౌరవ సలహాదారులుగా డాక్టర్ హరికిషన్, జి వెంకటకృష్ణ, హెచ్ తిమ్మన్న, లోకరాజులు ఎంపికైనట్లు మహాసభలలో ప్రకటించడం జరిగింది.

## గాంధీ వర్ధంతిని మరిచారు..

**మద్దికెర, జనవరి 30, ప్రభాతవార్త :** 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన నాయకల్లో ముందువరుసలో నిలిచే మహానుభావుడు మహాత్మగాంధీ. చేత కర్రబట్టి, నూలు వడకి, మురికి వాడలు శుభ్రం చేసి అన్ని మతాలు, కులాలు ఒకటే అని చాటారు. సత్యాగ్రహం..అహింస..పాటించడానికి ఎంతో ధైర్యం కావాలని నిరూపించారు. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారు. భారత స్వాతంత్ర్య పోరాటాన్ని, గాంధీజీ జీవితాన్ని చూపించడానికి ఎంతో ఉంది. అలాంటి మహానీయుని వర్ధంతి రోజున మద్దికెర మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ఉన్నటువంటి విగ్రహానికి మధ్యాహ్నం వరకు ఏ ఒక్క అధికారి, నాయకులు, స్వచ్ఛంధ సేవా సంస్థలు, విగ్రహం స్థాపించిన 1995-96వదో తరగతి బ్యాచ్ వారు కూడా ఒక్క పూలమాల వేయలేదు. ఒంటిగంట సమయంలో పంచాయతీ కార్యాలయంలో ఉన్నటువంటి పంచాయతీ సలహాదారుడు ఆంజనేయులు, వార్డు సభ్యులు లక్ష్మీనారాయణ, బాలచంద్ర, ఉపసర్పంచ్ భర్త రామాంజనేయులు, గాంధీ విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది. అదే ఏదైన పార్టీకి చెందిన ఒక నాయకుడు కానీ ఏదైన మతానికి, కులానికి చెందిన వ్యక్తి గాని అయివుంటే అంగరంగ వైభవంగా ఉదయమే కార్యక్రమాలు నిర్వహించేవారు. జాతిని కీర్తించే విధంగా తీర్చిదిద్దిన గాంధీ గురించి మనదేశంలో కొద్ది ఇతర దేశాల్లోనే గొప్పగా చెప్పుకుంటారు. మనం మాత్రం విగ్రహానికి పూలమాలలు వేయడం కూడా మర్చిపోతున్నారు. సమాజంలో మహానీయులను స్మరించడం మర్చిపోతున్నాం. అంటే సమాజం ఎటువైపు పయనిస్తుందో అందరికి అర్థమై ఉంటుంది.

## డాక్టర్, ఫార్మాసిస్టు నిర్లక్ష్యంపై స్పందనలో ఫిర్యాదు

**హొళగుంద, జనవరి 30, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ మరియు ఫార్మాసిస్టు నిర్లక్ష్యంపై స్పందనలో ఫిర్యాదు చేసినట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీరంగ, మండల కార్యదర్శి సతీష్‌కుమార్‌లు తెలిపారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హుసేన్‌సాబ్, ఎంపిడిఓ దాసునాయక్‌లకు ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర సమస్యలపై వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అధికారులు హొళగుంద మండల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసినా డాక్టర్ల పనితీరు మారడం లేదన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత లేకుండా సిబ్బందిని నియమించాలని, ఇద్దరు డాక్టర్లు ఉన్నప్పటికీ ప్రజలకు చికిత్స సరిగా అందడం లేదని వాపోయారు. ఒక డాక్టర్ గత మూడు నెలలుగా అందుబాటులో లేరన్నారు. మరొక డాక్టర్ అందుబాటులో ఉన్నప్పటికీ ఎప్పుడు వస్తారో..ఎప్పుడు వెళ్తారో..తెలియదన్నారు. దీంతో ఆసుపత్రికి వచ్చే రోగులు పడిగాపులు కాచి చివరకు చికిత్స లేకుండానే తిరిగి వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. జనన ధృవీకరణ పత్రాల కోసం కాళ్లరిగేలా తిరుగుతున్నారన్నారు. జిల్లా ఉన్నతాధికారులు వచ్చి ఎన్నిసార్లు తనిఖీలు చేసిన మండల కేంద్రంలోని డాక్టర్లు, ఫార్మాసిస్టు సైతం మారట్లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి డాక్టర్, ఫార్మాసిస్టుపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయి, రవీంద్ర, షేక్షావలి తదితరులున్నారు.

## ఆర్‌బికె చానల్‌లో పంటల గురించి అవగాహన

**హాలహర్వి, జనవరి 30, ప్రభాతవార్త :** ఆర్‌బికె చానల్ ద్వారా రైతులకు పంటల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి శివశంకర్ తెలిపారు. సోమవారం హాలహర్విలో స్థానిక ఆర్‌బికె కేంద్రం నందు రైతులకు ఆర్‌బికె చానల్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చానల్‌లో రైతులకు సంబంధించి పత్తి, మిరప, పప్పుశనగ, కందులు మొదలగు పంటల గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ చానల్‌లో మందులు ఎలా వాడాలి ఎంత మోతాదులో వాడాలనే దానిపై అవగాహన కల్పిస్తారని కావున ఈ చానల్‌ను సబ్‌స్క్రైబ్ చేసుకోవాలని రైతులకు సూచించారు.

## కరివేములలో డెంగ్యూ కేసు నమోదు

**దేవనకొండ, జనవరి 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కరివేముల గ్రామంలో డెంగ్యూ కేసు నమోదైనట్లు మలేరియా సబ్‌యూనిట్ అధికారి సాయిబాబా సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో కేసు వచ్చిన ప్రాంతంలో దోమల నివారణకు స్ప్రెయింగ్ చేయించడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరు దోమలు వ్యాప్తి చెందకుండ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ విమల, హెల్త్ ఎడ్యుకేటర్ ఈశ్వరయ్య, సూపర్‌వైజర్ శ్రీధర్, ఉమాదేవి, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## భారతదేశ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**:- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ**

**చిప్పగిరి, జనవరి 30, ప్రభాతవార్త :** బిజెపి పరిపాలనలో భారతదేశం అదోగతిపాలవుతుందని, భారతదేశ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని కుందనగుర్తి గ్రామంలో ఆర్డీటి పాఠశాల వద్ద మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్‌గాంధీ తలపెట్టిన భారత్ జోడోయాత్ర ఆదివారం ముగియడంతో రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌బాబుల ఆదేశాల మేరకు కుందనగుర్తిలో హాత్‌సే హాత్ జోడో యాత్రను నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేసుకునే దిశగా ముందుకు సాగాలని ప్రజలకు తెలిపామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేగులపాడు మంజునాథ్, కరెంటు గోవిందు, వినోద్‌కుమార్, ఎద్దన్న, లక్ష్మన్న, రఫీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

